అత్తవారింట్లో
చిత్రహింసలు
అనుభవిస్తున్న
కన్నకూతుర్ని
అతనెలారక్షించాడు!

# తండ్రి తీర్పు





రిక్షాదిగి సూట్‌కేస్ చేతపట్టుకుని ఇంట్లో కొస్తున్న సరోజను చూస్తూనే ఒక్కసారిగా పరంధామయ్య మనసు ఏదో కీడును సూచించింది. దానికితోడు అల్లుడు కూడా తోడుగా రాలేదు కాబట్టి సరోజ అలిగి వచ్చినట్టే లెక్క!

కన్నకూతుర్ని చూడడంతోనే ఆయన మనసలా ఆలోచించడం వెనక గతంలో ఎన్నోసార్లు సరోజ భర్త మీద అలిగి పుట్టింటికొచ్చిన సందర్భాలున్నాయి. ఒక్కొక్కసారైతే తిరిగి మళ్లీ భర్త దగ్గరకు వెళ్లనని మొండికేసేది సరోజ. చివరకు ఎలాగో ఒకలా కూతురికి నచ్చచెప్పి అత్తవారింట్లో దింపి వస్తుండేవాడు పరంధామయ్య.

ఆ అనుభవంతోనే సరోజ మళ్లీ ఇప్పుడు ఒంటరిగా రావడం చూసి ఆయన అయోమయంలో పడ్డాడు. మళ్లీ ఏం గొడవలు జరిగాయో... కూతురు ఎలాంటి వార్తల్ని మోసుకొచ్చిందో అర్థంగాక...

ఈలోపు కూతురు దగ్గరగా వచ్చేయడంతో ఆయన ఆలోచనలనుంచి తేరుకుని బలవంతంగా మొహంమీద చిరునవ్వు పులుముకుని "ఇదేనా అమ్మా రావడం... అల్లుడుగారు రాలేదా..." అంటూ ప్రశ్నల వర్షం కురిపించాడు.

తండ్రి వాత్సల్యాన్ని చూస్తూనే ఒక్కసారిగా సరోజ సూట్‌కేస్ కిందపెట్టి పరుగెత్తుకెళ్లి తండ్రిని కౌగిలించుకుని బోరున ఏడవడం మొదలుపెట్టింది. కన్నకూతురి కన్నీళ్లను చూస్తూనే పరంధామయ్య హృదయం బాధతో విలవిల్లాడిపోయింది. పదునైన కత్తితో గుండెను రెండుగా చీల్చినట్టు



అల్లాడిపోయాడు. కన్నకూతురు పదేపదే అత్తవారింటినుంచి పుట్టింటికివచ్చి ఏడవడం చూస్తే ఏ తండ్రి హృదయం మాత్రం బాధపడకుండా వుండగలదు?

మరోమారు కూతురి తలమీద ఆప్యాయంగా నిమిరి ''ఏం జరిగిందో చెప్పమ్మా.. . మళ్లీ నిన్ను అల్లుడుగారేమన్నా అన్నారా?'' అంటూ ఆప్యాయంగా అడిగాడు.

తండ్రి మాటలు ఏమాత్రం పట్టించు కోనిదానిమల్లే అంది సరోజ — "నేను మళ్లీ ఆ వరకంలోకెళ్లను నాన్నా. నీ దగ్గరే వుంటాను. వాళ్లంతా మంచివాళ్లు కారు నాన్నా"

ఆ మాటలు వింటూనే పరంధామయ్యా నెత్తిమీద పిడుగు పడ్డట్టు అదిరిపోయాడు. కూతురికెలా నచ్చచెప్పాలో అర్థంకాలేదు. "అల్లుడు గారితో నేను మాట్లాడుతానులే అమ్మా — నువ్వు ఇంట్లోకెళ్లు" అని మాత్రం అవగలిగాడు.

"వాళ్లతో వీళ్లతో మాట్లాడి మళ్లీ నన్నా నరకకూపంలోకి నెట్టాలని ప్రయత్నిస్తే మాత్రం ఒట్టే!" చెప్పి సూట్‌కేస్ అందు కుని ఇంట్లోకెళ్లింది సరోజ!

కూతురి మాటలువింటూనే పరంధామ య్య మాన్పడిపోయాడు. సరోజ రోజురోజు కెందుకిలా తయారవుతుందో... ఎందుకలా ప్రవర్తిస్తుందో ఆయనకర్థంకాలేదు. మనసు లో మాత్రం నాలుగు రోజులుంటే సరోజే మారుతుందని, ఆ తర్వాత ఎలాగోలా నచ్చచెప్పి భర్తదగ్గర వదిలి రావచ్చులే అని అనుకున్నాడు సర్దుకుపోవడమే ధ్యేయంగా పెట్టుకున్న సగటు ఆడపిల్ల తండ్రిలా.

○ ● ○

మామగారికి...

మీ అల్లుడు గిరిధర్ వ్రాయునది—

మీ కూతురు నాతోకాని, నా తల్లిదండ్రులతోకాని ఒక్క మాట చెప్పకుండా మేమంటే లెక్కలేనట్టుగా మీ దగ్గరకొచ్చి పదిహేనురోజులవుతుంది. ఈ ఉత్తరం అందిన వారం రోజుల్లో మీ అమ్మాయిని స్వయంగా మీరే తీసుకొచ్చి మా దగ్గర వదిలి వెళ్లకపోతే... ఆ తర్వాత జీవితాంతం మీ అమ్మాయిని మీ దగ్గరే వుంచుకుని మీరే పోషించాల్సి వస్తుంది. జాగ్రత్త!

మీ అల్లుడు
— గిరిధర్

ఉత్తరం పూర్తిగా చదివిన పరంధామయ్యా కు ఒక్కసారి కూతురు ప్రవర్తనమీద గొంతువరకు కోపమొచ్చింది. పెళ్లయిన స్త్రీ భర్తతో, అత్తమామలతో చెప్పకుండా పుట్టింటికి రావడం ఎంత తప్పో ఆయనకు తెలుసు. అందులోనూ ఒకవూరిమంచి మరో వూరుకు.

అప్పటికప్పుడు ఆయన కూతురుదగ్గరకెళ్లి "ఏమిటమ్మా ... పెళ్లయి అత్తవారింట్లో వుంటున్నదానివి ఇలాగేనా చేసేది??

నువ్వు నాదగ్గరకు రావాలంటే నన్ను పిలిపించి వుంటే స్వయంగా నేనే వచ్చి నిన్ను తీసుకొచ్చేవాడ్నికదా! అలాకాకపోతే కనీసం వాళ్లతో చెప్పి అన్నా రావాలికాని, ఇలా చెప్పాపెట్టకుండా వచ్చేయడం ఎంత తప్పో ఒక్కసారి ఆలోచించు. ఇప్పుడు నిన్ను తీసుకుని వాళ్లముందుకు ఏం మొహం పెట్టుకుని వెళ్లమంటావు నిన్ను?"

తన ధోరణిలో తను చెప్పుకుపోతున్నాడే కాని, సరోజ కళ్లలో కదలాడుతున్న కన్నీళ్లను గమనించే స్థితిలో లేదు పరంధామయ్యా. కూతురలా చేజేతులారా కాపురాన్ని నాశనం చేసుకుంటుందని బాధపడుతున్నాడేకాని, తన కూతురలా భర్తతో, అత్తమామలతో చెప్పకుండా రావడం వెనకగల ఆమె మానసిక క్షోభగురించి తెలుసుకోలేకపోతున్నాడు.

○ ● ○

"నాన్నా!

ఇది నీ కన్నకూతురు కన్నీళ్లతో నీకు వ్రాస్తున్న ఉత్తరం. నాకు తెలుసు నాన్నా నీ బాధేమిటో... ఒక్కగానొక్క కూతురు పెళ్లి చేసుకుని అత్తవారింట్లో హాయిగా పిల్లాపాపలతో కళకళలాడుతుంటే చూడాలని ఏ తండ్రికైనా వుంటుంది. కాని, నేనేమో పదేపదే అత్తవారింటినుంచి నీ దగ్గరకొచ్చి మళ్లీ భర్తదగ్గరకెళ్లనని కన్నీళ్లు పెట్టుకోవడం చూసి నీ మనసెంత గాయపడి వుంటుందో నేనూహించగలను.

అక్కడికి నువ్వు బాధపడతావనే ఐదు సంవత్సరాలుగా నా భర్త, నా అత్త పెట్టే చిత్రహింసలు మౌనంగా భరిస్తూ వచ్చాను. ఇక భరించే శక్తి ఆ దేవుడు నాకివ్వలేదు నాన్నా.

అసలు నేనేకాదు. ఈ ప్రపంచంలో ఒక మనిషి పెట్టే బాధలు మరో మనిషి ఎందుకు అనుభవించాలి? ఆ బాధ పెట్టేవాడు భర్తయితేనేమి? ఇంకొకరైతేనేమి? మరొకరైతేనేమి? ఎవరైతేనేమి?!!!

నేను చిన్న పిల్లగా వున్నప్పుడు నువ్వు చెప్తుండేవాడివి గుర్తుందా? మనం స్నేహం చేసేటప్పుడు మంచి పిల్లల్ని చూసుకుని స్నేహం చెయ్యాలని. కేవలం స్నేహం చేయడానికే మంచివాళ్లు అవసరమైనప్పుడు జీవిత భాగస్వామి ఇంకా ఎంతటి మంచివారై వుండాలో నువ్వే ఆలోచించు.

ఆ మంచితనం అనేది నీ అల్లుడిలో ఏ కోశాన లేదు నాన్నా. నీ అల్లుడు ఒక నరరూప రాక్షసుడు. పరమ కిరాతకుడు.

ఒక్కోసారి కట్నం డబ్బులు ఎక్కువ తీసుకురాలేదని బాధపెడతాడు. ఒక్కోసారి తొందరపడి దెయ్యంలాంటి నిన్ను పెళ్లిచేసుకున్నానేకానీ, ఇప్పుడు నాకు రంభలాంటి పిల్లనిస్తామని సంబంధాలొస్తున్నాయి అంటూ చిత్రహింసలు పెడతాడు. ఒక్కోసారి నీ రంకు మొగుళ్ల లిస్ట్ చెప్పేదా అంటూ మా ఇంటి చుట్టుప్రక్కలుండే మగాళ్లందరితో సంబంధం అంటగట్టినోటికొచ్చినట్టు మాట్లాడతాడు.

## శునకప్రచారం



కుక్కల రంగు, కారు రంగు మచ్చల్తో సహా ఒకేలా వుండడం అమెరికా చిట్కా! కుక్కల రంగుతో సమానంగా కారుని మార్చి అమెరికాలోని వీధులు శుభ్రపరిచేవారు అడ్వర్టయిజ్మెంట్కోసం ఒక కంపెనీ ఏర్పడి ప్రచారం ప్రారంభించడంతో ఆ కుక్కలతోపాటు కంపెనీకి కూడా మంచి పేరుప్రఖ్యాతులు లభించాయి.

— అచ్యుతుని రాజ్యశ్రీ

ఏం మనుషులు నాన్నా వీళ్లు?

ఒక స్త్రీని నోరారా అమ్మా అని పిలిచి, మరో స్త్రీని చెల్లీ అని పిలిచి ఇంకో స్త్రీని చిత్రహింసలు పెట్టి బాధపెట్టడానికి వీళ్లకు మనసెలా వస్తుంది? అసలు వీళ్లకు మనసనేది ఒకటుంటుందా? నాకు పెళ్లయ్యేంతవరకు ఇలాంటి మనుషులుకూడా వుంటారని నేనూహించలేదునాన్నా!

నాన్నా!

తిరిగి మళ్లీ నన్ను అక్కడకు పంపే ప్రయత్నం మాత్రం చెయ్యకు. నీకు భారమైతే ఇంత విషం ఇచ్చి చంపేయి. నువ్వు చంపితే ఆనందంగా చావడానికూడా నేను సిద్ధమే! నన్ను చంపే హక్కు నీకుంది. నేను ఐదేళ్ల పసిపిల్లగా వున్నప్పుడు అమ్మ చనిపోతే నువ్వే అమ్మవై, నాన్నవై నన్ను అల్లారుముద్దుగా పెంచావు. నన్ను చంపే హక్కు నీకుకాకపోతే ఇంకెవరికుంటుంది?

అంతేకాని, నా భర్త... హు! నాకు భర్తకాదు. నరరూప రాక్షసుడి మానవాకృతిలో ఉన్న మృగం — ఆ మృగం దగ్గరకు పంపే ప్రయత్నం మాత్రం చెయ్యకు నీ కాళ్లు పట్టుకుని ప్రాధేయపడుతున్నాను. నన్ను తిరిగి నా భర్త దగ్గరకు పంపించకు నాన్నా!''

చదవడం పూర్తిచేసిన పరంధామయ్య కళ్లు తడి అయ్యాయి. ఇన్నాళ్లూ తను సరోజను సరిగ్గా అర్థం చేసుకోలేక ఆమె మనసును గాయపరిచాడు.

ఇటు తన మాటలకు ఎదురుచెప్పలేక, అటు భర్త శాడిస్ట్ ప్రవర్తనను భరించలేక తన కూతురెంతటి నరకం అనుభవించి వుంటుందో ఆలోచనల్లోకి వచ్చేసరికి ఒక్కసారిగా కూతురిమీద ప్రేమ, జాలి మూకుమ్మడిగా పుట్టుకొచ్చాయి. కన్నీళ్లు తుడుచుకునే ప్రయత్నం చేస్తూ మనసులోనే అనుకున్నాడు పరంధామయ్య — ''లేదమ్మా సరోజా! నిన్నింకా ఆ నరకకూపంలోకి నెట్టను. నువ్వు నా దగ్గరే వుందువుగాని''

○ ● ○

ఆ తర్వాత రెండు నెలలకు సరోజ భర్త గిరిధర్ — సరోజ తండ్రి సరోజను తీసుకొచ్చి తన దగ్గర వదిలివెళ్లే ప్రయత్నమే మీ చేయకపోవడంతో అతనే స్వయంగా సరోజకోసం పరంధామయ్య ఇంటికొచ్చాడు.

గిరిధర్ వచ్చేసరికి పరంధామయ్య పైపుతో చెట్లకు నీళ్లు పెడుతున్నాడు. సరోజ మాత్రం వాకిటిముందు కూర్చుని బియ్యంలో రాళ్లు ఏరుతోంది.

గేటు తీసుకుని లోపలికొస్తున్న గిరిధర్ను చూస్తూనే పరంధామయ్య నీళ్లు పడుతున్న పైపును కింద పడేసి ''ఆగు'' అంటూ పెద్దగా అరిచాడు. తండ్రి కంఠం వింటూనే తలఎత్తి చూసిన సరోజ కొద్దిదూరంలో నిలబడివున్న భర్తను చూసి వెంటనే లేచి ఇంట్లోకెళ్లింది. భర్త మొహం చూస్తేనే పాపం అన్నట్టుగా.

తనవైపు అయోమయంగా చూస్తున్న గిరిధర్వైపు కోపంగా చూస్తూ అన్నాడు పరంధామయ్య — ''ఎందుకొచ్చావు?''

''సరోజకోసం'' చెప్పలేక చెప్పాడు గిరిధర్. అప్పటికే చాలామంది చుట్టుపక్కలోళ్లు వాళ్లను ఓరకంట గమనించడం మొదలుపెట్టారు. పరంధామయ్య కూతుర్ని అల్లుడితోపాటు పంపిస్తాడా... లేదా... అన్న

ఆత్మీయత". ఈ లోపు పరంధామయ్య అన్నాడు పెద్ద కంఠంతో — అందరికీ వినిపించేటట్టుగా.

"సరోజ ఇక నీ దగ్గరకు రాదు.

చూడు మిస్టర్! బంగారంలాంటి నా కూతుర్ని నీకిచ్చి పెళ్లిచేసింది నా కూతురేదో సుఖపడుతుందని! నాలాగే నువ్వు నా కూతుర్ని ప్రేమగా చూసుకుంటావని. అంతేకాని నా కూతుర్ని అడుగడుగునా మానసికంగా, శారీరకంగా హింసించడాని క్కాదు.

నా చిట్టితల్లి ఆనందంకోసం నీకిచ్చి పెళ్లిచేశాను. నిన్ను పెళ్లిచేసుకున్న నా కూతురి మొహంలో నవ్వుకు బదులు ఏడుపును చూసి భరించలేక నేను చేసిన పెళ్లిని నేనే రద్దుచేస్తున్నాను. నాకూతురి ఆనందంకోసం పెళ్లిచేశాను. ఆ పెళ్లివలన ఆ ఆనందం లేనప్పుడు ఆ పెళ్లిని గౌరవించాల్సిన అవసరం నాక్కాని, నా కూతురు క్కాని లేదు.

ఇకనుంచి నా కూతురు నీకేమీ కాదు. ఇకముందు నువ్వు నా ఇంటి ఛాయలకు కూడా రావడానికి వీల్లేదు. రానవసరంకూడా లేదు. ఇది కన్నకూతురి కన్నీళ్లను చూసి భరించలేక కడుపు మండిన ఓ కన్నతండ్రి ఇస్తున్న తీర్పు. ఇక నువ్వు వెళ్లవచ్చు — గెటవుట్"

పరంధామయ్య మాటలువిని చాలామంది విస్తుపోయారు. కొంతమంది మనసులోనే అభినందించారు. ఏదేమైనా తలుపుచాటునుండి తండ్రి మాటలు వింటున్న సరోజ మొహంలోమాత్రం ఆనందం వెల్లివిరిసింది.

○ ● ○

